కాంగ్రెస్ సర్కార్‌పై మర్లబడ్డ ప్రజలు

జిల్లా వ్యాప్తంగా నిరసనల వెల్లువ .. గ్రామ, వార్డుసభల్లో ఆరు గ్యారెంటీలపై అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీసిన జనం

సిద్దిపేట: ఐదో వార్డులో అధికారులను నిలదీస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు

మిరుదొడ్డి: మోతెలో పంటరుణమాఫీ చేయాలని ప్రత్యేకాధికారికి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

అక్కన్నపేట: రామవరం గ్రామసభలో అధికారులను చుట్టుముట్టిన గ్రామస్తులు

వర్గల్: నెంటూర్ గ్రామసభలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజలు మర్లబడ్డారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా రైతుభరోసా, రేషన్‌కార్డుల జారీ, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై గ్రామ, వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీలపై అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీశారు. అధికారులు జాబితాలు ప్రకటించడంతో ఆయా గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. అర్హులైన వారి పేర్లు జాబితాల్లో లేవని మహిళలు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. – సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 21

సిద్దిపేట అర్బన్: ఎన్సాన్‌పల్లిలో అధికారులతో గ్రామస్తుల వాగ్వాదం



నారాయణరావుపేట: ఇబ్రహీంపూర్‌లో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

సిద్దిపేట: 1వ వార్డు లింగారెడ్డిపల్లె గ్రామసభలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్



గజ్వేల్: 3వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

హుస్నాబాద్: పట్టణంలోని 1వ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్‌తో వాగ్వాదానికి దిగి లబ్ధిదారులు

హుస్నాబాద్‌టౌన్: కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే ఇందిరమ్మ ఇండ్లపై అధికారిని ప్రశ్నిస్తున్న బూరుగు అనిత

హుస్నాబాద్‌టౌన్: రెండోవార్డుసభలో మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

ఉర్సుకు హాజరైన ఎమ్మెల్యే పల్లా

మద్దూరులో దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 21: మద్దూరు మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన హజ్రత్ దావుద్‌షా 139వ ఉర్సుకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దావుద్‌షా దర్గా వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేసి, చాదర్‌ను సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ షకీల్, ఉర్సు కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్, మైనార్టీ నాయకులు షరీఫ్‌హాసన్, ఎండీ సిద్దిఖీ, ఫయాజుద్దీన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, నాయకులు కంఠారెడ్డి మధుసూదన్‌రెడ్డి, బోయిని మనోహర్, బొప్పె నాగయ్య, పిడిశెట్టి గౌరీశా పాల్గొన్నారు.

హామీలు విస్మరించిన కాంగ్రెస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జనవరి 21: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలో మంగళవారం విలేకరుతో వారు మాట్లాడారు. నాలుగు పథకాల అమలు పేరిట గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలను కాంగ్రెస్ సర్కారు మరోసారి మోసగిస్తున్నదన్నారు. గ్రామసభలు కేవలం నామమాత్రమేనని, కాంగ్రెస్ కార్యకర్తలకు నాలుగు పథకాలను అమలు చేసేందుకు మాత్రమేనన్నారు. మున్సిపాలిటీలోని 1, 2, 3 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సుమారు 930 మంది ఉంటే కేవలం 74 మంది మాత్రమే ఎంపిక చేశారన్నారు. రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక విషయంలో 20శాతం మందికి మంజూరు చేయలేదని, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు సభలో చర్చకు రాలేదన్నారు. పట్టణ కార్యదర్శి బూరగోని తిరుపతి గౌడ్, పచ్చిమడ్ల సిద్ధిరాములుగౌడ్, బీరెడ్డి ఇన్నారెడ్డి, ఎర్రోళ్ల రామచంద్రం, భూమిగారి రాజేందర్, ఒగ్గు శ్రీశైలం, బుడిగే శ్రీనుగౌడ్, అవుశర్ల కిష్టయ్య పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల కోసమే గ్రామ సభల నిర్వహణ

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, జనవరి 21: స్థానిక ఎన్నికల కోసమే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తున్నదని సిద్దిపేట నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి, ఆకుబత్తిని రాము, నియోజకవర్గ యువనేత అనగోని పరశురాములుగౌడ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమీలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆమలు చేసిన పథకాలకు కోత పెట్టడం మినహా కొత్త పథకాలు ఎక్కడా అమలు చేశారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవెర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. పట్టణ యువజన ఉపాధ్యక్షుడు సాయి గౌడ్, నంగునూర్ మండల యువజన నాయకులు రంగు చింటూ గౌడ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

అర్హత లేని వ్యక్తి శంకుస్థాపన ఎలా చేస్తాడు?

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 21: మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి డిపాజిట్లు కోల్పోయి వార్డు సభ్యుడిగా గెలువలేని చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పల్లెల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎలా చేస్తాడని బీఆర్ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు రవి, నాయకులు ధర్మారం భిక్షపతి, పరశురాములు మండిపడ్డారు. మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి నాడు ప్రొటోకాల్ పాటిస్తూ అభివృద్ధి చేశారని, ఆయన పేరును ప్రస్తావన చేయడానికి శ్రీనివాస్‌రెడ్డి అర్హుడు కాదన్నారు. దుబ్బాకలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అభివృద్ధి పనులు చేయాలే గానీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఎలా చేస్తారని ప్రశ్నించారు. దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ కైలాసం, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బోయ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాజేశ్వర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

అన్నప్రసాదానికి రూ.1,00,116 విరాళం



విరాళం అందజేస్తున్న రాగం రంగస్వామియాదవ్, జంగయ్యయాదవ్

చేర్యాల, జనవరి 21: కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆలయ నిర్వహణతో కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ శాలకు హైదరాబాద్‌కు చెందిన రాగం రంగస్వామి యాదవ్, రాగం జంగయ్యయాదవ్ రూ.1,00,116 విరాళం అందజేశారు. దాతలకు ఆలయ ఈవో రామాంజనేయులు రశీదు అందజేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరమని, త్వరలో 100 కాటేజీల భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, దాతలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, రాగం శంకర్‌యాదవ్, బొల్లారం జగదీశ్ పాల్గొన్నారు.

'ట్రస్మా' జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

హుస్నాబాద్, జనవరి 21: తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని హుస్నాబాద్ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సింహారెడ్డి, కార్యదర్శిగా మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా నారాయణరెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి వ్యవహరించగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాలపురం సుభాష్, రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు బుర్ర రాజేందర్, నాయకులు శైలేందర్, అంజయ్య, రవీందర్, విజయ్, సురేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగదీశ్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారితో ప్రమాణస్వీకారం చేయించారు.

న్యాయవాదులకు క్రీడాపోటీలు

చెస్‌ను ప్రారంభించిన జడ్జి ప్రియాంక

గజ్వేల్, జనవరి 21: గజ్వేల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులకు క్రీడాపోటీలు నిర్వహించారు. చెస్, క్యారం పోటీలను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక ప్రారంభించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పండరి, సభ్యులు కనకయ్య, కరుణాకర్, శ్రీనివాస్, బాలముకుందరెడ్డి, రమణ, హరిశంకర్, భాస్కర్ పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

చేర్యాల, జనవరి 21: కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏజెన్సీ నిర్వాహకుడు మల్లన్న ఆలయ కార్యాలయానికి రావడంతో ఆలయంలో పనిచేస్తున్న 30 మంది సిబ్బంది తమ ఇబ్బందులు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల నుంచి 13.36 శాతం డబ్బులకు ఆలయం నుంచి రూ.12.64 శాతం డబ్బులు జమ చేసి వారి ఈపీఎఫ్, ఈహెచ్ఎస్ ఖాతాల్లో వేయాలని ఆలయ ఈవో ఏజెన్సీకి చెక్కులు అందజేస్తున్నా సదరు నిర్వాహకుడు రూ.7లక్షల మేరకు ఖాతాల్లో ఎందుకు జమ చేయలేదని ప్రశ్నించారు. సిబ్బంది పొదుపు డబ్బులు, ప్రావిడెంట్ ఫండ్ డబ్బులను ఏజెన్సీ నిర్వాహకులు 10 నెలలుగా జమ చేయలేదని వాపోయారు. సిబ్బంది వేతనాలకు సంబంధించిన జీఎస్‌టీ సైతం ప్రభుత్వానికి చెల్లించకుండా ఎగవేస్తున్నాడని మండిపడ్డారు. కాగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడంతో వెంటనే పరిష్కరిస్తానని నిర్వాహకుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆలయ అధికారులతో పాటు పాలక మండలి సభ్యులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

ఆదాయం పెంచాలి

గజ్వేల్, జనవరి 21: వ్యవసాయ మార్కెట్ల ఆదాయం పెంచేలా చూడాలని, అందుకు తగిన మార్గదర్శకాలను నిర్దేశించుకోవాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ జి.లక్ష్మీబాయి సూచించారు. మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉమ్మడి మెదక్ జిల్లా మార్కెట్ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, జేడీఎం, డీఎంఓలు, గజ్వేల్ మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల దీక్షలు

సిద్దిపేట టౌన్,జనవరి 21: విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరి చాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. సిద్దిపేట ఎస్సీ కార్యాలయ విద్యుత్ భవన్ ఎదుట విద్యుత్ ఆర్టిజన్ కన్వెన్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీలో పిలుపులో భాగంగా చేప్పటిన రిలే నిరహార దీక్షలు మంగళవారం కొనసాగింది. దీక్షలకు సీఐటీయూ నేత గోపాలస్వామి మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు సందీప్, కృష్ణ, విష్ణు, భూపతిరాజ్, రవికుమార్, నాగేందర్, సుధాకర్, శ్రవణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ!

చేర్యాల, జనవరి 21: మండలంలోని వీరన్నపేట జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి ఆకట్టుకున్నారు. అనంతరం హెచ్ఎం కె.ఎల్లమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతిభ చూపించిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.పద్మ, కె.ప్రసాద్, బి.మల్లేశం, సీహెచ్.రాజయ్య, పి.కొండల్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్, షబానబేగం పాల్గొన్నారు.

ఆలయ భూములను పరిరక్షించాలి

వర్గల్, జనవరి 21: మండల కేంద్రంలో వెలిసిన వేణుగోపాలస్వామి క్షేత్రం దేవాదాయ శాఖ పరిధిలోని 46 ఎకరాల 6 గుంటల భూమిని పరిరక్షించాలని మంగళవారం మండలకేంద్రానికి చెందిన ప్రముఖులు, భక్తులు తహసీల్దార్ బాల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. శ్రీవేణుగోపాల స్వామి దేవస్థాన పరిరక్షణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనాథ మహిళకు ఆశ్రయం



చేర్యాల, జనవరి 21: పట్టణంలోని కేపీఆర్ కాలనీలో ఓ అరుగు పై జీవనం కొనసాగిస్తూ ఇబ్బందులు పడుతున్న అనాథ మహిళను జిల్లా అధికారులు మంగళవారం ఆశ్రయం కల్పించారు.వీరన్నపేట హెచ్ఎం ఎల్లమ్మ అదే కాలనీలో నివాసం ఉంటుండగా రోజువారీగా అనాథ మహిళను గమనించిన ఆమె ఉపాధ్యాయురాలు వెంకటరమణకు విషయాన్ని తెలియజేయడంతో స్పందించిన ఆమె సఖీ కేంద్రానికి సమాచారం అందించింది. సఖీ సెంటర్ అధికారులు భాగ్యలక్ష్మి, రాణి చేర్యాల పట్టణానికి చేరుకుని ఆమెకు ఆశ్రయం కల్పించేందుకు సఖీ కేంద్రానికి తరలించారు.

ఆశ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

సిద్దిపేట, జనవరి 21: ఆశ వర్కర్లను కేంద్రం పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు రూ. 26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు భాస్కర్, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు ప్రవీణ, మంజుల, భాగ్యలక్ష్మి, లక్ష్మి, మాలతి, శ్రీలత, భూలక్ష్మి, రేణుక, బాల మణి, కవిత, రజిత, శోభ, భాగ్య, జ్యోతి పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేత

మద్దూరు(ధూళిమిట్ట) 21: ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో నాక్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కుట్టుశిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్, మాజీ ఎంపీటీసీ చెట్కూరి కల్యాణీకమలాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాక్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

30న రెవెన్యూ డివిజన్ కోసం మహాధర్నా

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న జేఏసీ నాయకులు

చేర్యాల, జనవరి 21: అన్ని అర్హతలు ఉన్న చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ సర్కారు వైఖరికి నిరసనగా ఈనెల 30న చేర్యాలలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళభరణం నర్సయ్య పంతులు తెలిపారు.జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాకు హాజరుకావాలని కోరుతూ జేఏసీ నాయకులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు జయరామచందర్‌ను కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, సురేశ్‌గౌడ్, వెంకట్‌మావో, ఒగ్గు రాజు, పుర్మ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్: సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, జనవరి 21: సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. ఆర్ అండ్‌ఆర్ కాలనీలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన దివితి నర్సింహులుకు రూ.24వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ వాసవచారి, మాడుగూరి నర్సింహులు పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల, జనవరి 21: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పట్టణంలో మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు అందజేశారు. బిరుకూరి చిరంజీవులుకు రూ. 58వేలు, తుమ్మ జానకికి రూ. 38వేలు, జువ్వాది శ్రావణ్‌కు రూ. 18వేలు, యంసాని భువనేష్‌కు రూ. 35వేలు, బుద్ధి నర్సయ్యకు రూ.30వేలు, తాడూరి భాస్కర్‌కు రూ. 40వేలు, కూడెల్లి లక్ష్మయ్యకు రూ. 60వేలు, గౌండ్ల ప్రవంతికి రూ. 30వేల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం మల్లేశం, నాయకులు తుమ్మ శ్రీనివాస్, కుమార్, ప్రశాంత్, సురేశ్, యాదమ్మ, భిక్షపతి, అనిల్ పాల్గొన్నారు.

దామరకుంటలో..

మర్కుక్, జనవరి 21: మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన ఎండీ మౌలానా, సాకలి రాములు ఇటీవల అనారోగ్యంతో దవాఖానల్లో చికిత్స పొందారు. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా వారికి 19500, 20000 మంజూరయ్యాయి. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్య, ఉపసర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

బ్యాంకుల అంతర్గత భద్రతపై సమీక్ష

మాట్లాడుతున్న సీపీ, పాల్గొన్న బ్యాంకు అధికారులు

సిద్దిపేట కలెక్టరేట్, జనవరి 21: బ్యాంకుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని రోజూ మానిటరింగ్ చేయాలని సీపీ అనురాధ మేనేజర్లకు సూచించారు. కమిషనర్ కార్యాలయంలో జిల్లాలో ఉన్న బ్యాంకు మేనేజర్లు, రీజినల్ మేనేజర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌తో కలిసి మంగళవారం బ్యాంకుల అంతర్గత భద్రత, ఏటీఎంలల్లో భద్రత, సీసీ కెమెరాల పనితీరుపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల్లో సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకుల్లో ఏ సంఘటన జరిగినా అల్లారం పనిచేసే విధంగా అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల్లో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. జిల్లాలోని 160 బ్యాంకుల్లో పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు హరిబాబు, సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్, జిల్లాలో ఉన్న బ్యాంకు మేనేజర్లు, రీజినల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ పథకాలు

- కలెక్టర్ మనుచౌదరి

చేర్యాల: వేచరేణి గ్రామసభలో కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న గ్రామస్తులు

చేర్యాల, జనవరి 21: అర్హత ఉన్నవారందరినీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. మంగళవారం మండలంలోని వేచరేణిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 24 వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజుల పాటు ఈజీఎస్ కూలీలుగా పనిచేసి భూమి లేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి రూ.12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.12వేల చొప్పున అందిస్తామన్నారు. పథకాలకు సంబంధించి నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ సందర్భంగా పలువురు పథకాలపై కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకాధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

దర్గాలో...

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 21: అర్హులను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. కొండపాక మండలం దర్గాగ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడంతో పాటు ఆజాబితాను గ్రామసభలో సభ్యులకు వినిపించారన్నారు. ఎవరైనా లబ్ధిదారులు ఉంటే గ్రామసభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని, మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు.కొండపాక తహసీల్దార్ దిలీప్‌నాయక్, అధికారి సురేశ్ పాల్గొన్నారు.

బూరుగుపల్లిలో...

గజ్వేల్, జనవరి 21: గ్రామాల్లో అర్హత ఉండి జాబితాలో పేర్లురాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. మండలంలోని బూరుగుపల్లిలో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి సువర్ణ, ఎంపీడీవో ప్రవీణ్ అధికారులు పాల్గొన్నారు.

మల్లన్న పట్నంవారం ఆదాయం రూ.61,81,228

చేర్యాల, జనవరి 21: కొమురవెల్లి మల్లికార్జున స్వామి పట్నంవారం ఆదాయం రూ. 61,81,228 వచ్చింది. శనివారం రూ. 13,88,645, ఆదివారం రూ. 35,03,613, సోమవారం రూ. 12,88,970 వచ్చింది. గత సంవత్సరం పట్నం వారం సందర్భంగా రూ. 70,22,307 ఆదాయం సమకూరింది.

రేబర్తి జీపీకి రూ.4వేల ఆదాయం

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 21: మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ షెడ్‌లో తయారు చేసిన కంపోస్టు ఎరువుతో గ్రామపంచాయతీకి రూ. 4వేల ఆదాయం సమకూరినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్ తెలిపారు. మంగళవారం గ్రామానికి చెందిన గధం మల్లారెడ్డికి కంపోస్టు ఎరువును విక్రయించారు.

డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ Md. అశ్వక్ UI రహమాన్, తండ్రి: Md. అజీజ్ UI రహమాన్, నివాసం: ఇం.నెం. 2-60, మైలారం గ్రామం, వర్గల్ మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ. సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మండలం, గజ్వేల్ టౌన్ వద్ద ఉన్న సర్వే నెం. 3/6లో ఇం.నెం. 6-31/3 గల ఇంటికి యజమాని. అతని ఇంటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 8080/2017ను బైక్‌పై గజ్వేల్ నుండి ప్రజ్ఞాపూర్ గ్రామాన